క్లుప్తంగా

వచ్చే ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పాలి

ములుగు రూరల్: వచ్చే ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బొట్ల కార్తీక్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికాంలోకి వచ్చాక దాడులు, హత్యాచారాలు పెరిగాయని ఆరోపించారు. 93శాతం మంది ప్రజల ఆస్తులను ప్రధానికి మోదీ కేవలం 7శాతం మందికి కట్టబెటుతున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మైస సతీష్, శనిగరపు నరేష్, వీరస్వామి, మహేష్, నరేష్, రఘువీర్, సలీం, సందీప్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటికి చేరిన యువతి

మంగపేట: మండలంలోని బోరునర్సాపురంలో అదృశ్యం అయిన యువతి జనగం కల్యాణి శని వారం ఇంటికి చేరుకున్నట్లు తండ్రి కృష్ణ తెలిపారు. ఈనెల 15న కల్యాణి అదృశ్యం అయిందని తన తండ్రి జనగం కృష్ణ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. తండ్రి కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. ఇంటి నుంచి వెళ్లిన తన కుమార్తె శుక్రవారం రాత్రి భద్రాచలం పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో ఉంటున్న తన సోదరి అనిత ఇంటికి వెళ్లిందన్నారు. ఉదయం భద్రాచలం బస్టాండుకు చేరకుని తనకు ఫోన్‌చేసి తాను క్షేమంగానే ఉన్నాని ఇంటికి వస్తున్నానని తెలిపిందన్నారు. దీంతో ఎదురుగా వెళ్లి తీసుకు విచ్చనట్లు తెలిపారు. స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపాడు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు



ఏటూరునాగారం: రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద శనివారం చోటుచేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన పలిశెట్టి శివ డీసీఎంలో వాజేడు మండలం నుంచి ఒక వ్యాపారికి చెందిన పశువులను హైదరాబాదుకు తరలిస్తున్నాడు. ఈ క్రమంలో ఏటూరునాగారం వై జంక్షన్ వద్ద కర్ణాటక వెళ్లే ఇనుప విద్యుత్ స్తంభాల లారీ ఇంజన్‌కు డీజిల్ సరఫరా కాకపోవడంతో ఆగి ఉంది. గమనించని డ్రైవర్ శివ డీసీఎంను వేగంగా వెనకనుంచి ఢీ కొట్టాడు. దీంతో శివ కాలు విరిగిపోయి నుజ్జు, నుజ్జు అయి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా అతని పరిస్థితి విషమంగా ఉండడంతో ఎంజీఎంకు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాద తీరును దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



కాటారం: మండల కేంద్రంలో మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును మున్నురు కాపు సంఘం నాయకులు శనివారం ఘనంగా సన్మానం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కాపు సంఘానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, హైదరాబాద్‌లో సంఘం భవన నిర్మాణానికి కేటాయించాలని ప్రస్తావించినందుకు గాను సన్మానం చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కోటేష్, కోట్టె శ్రీశైలం, చీమల రాజు, ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమూనూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ జాడీ మహేశ్వరితో పాటు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



మల్హర్: మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన కోట మణిచరణ్ స్మారకార్థం నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. ప్రథమ స్థానంలో నిలిచిన గాదెంపల్లి జట్టుకు రూ.10 వేలు, ద్వితీయ స్థానం నిలిచిన తాడిచర్ల జట్టుకు రూ.5 వేలు షీల్డ్‌లను మాజీ జెడ్పీటీసీ శ్రీనివాసరావు, ఎంపీటీసీ అవిర్నేని ప్రకాష్‌రావు, సుంకు రాము, కోటరవి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జలపతిరావు, దిలీప్‌రావు, పురుషోత్తరావు, ఆగరావు, లింగన్నపేట రమేష్, లింగయ్య, శ్రీధర్, సమ్మయ్య, రవి టోర్నీ ఆర్గనైజర్స్ దేవేందర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ములుగు రూరల్: బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో..



మంగపేట: కల్యాణానికి హాజరైన భక్తులు



వెంకటాపురం(కె): ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



కన్నాయిగూడెంలో..



మార్మోగిన శివనామస్మరణ

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- వైభవంగా శివపార్వతుల కల్యాణం

ఏటూరునాగారం: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శైవ క్షేత్రాల్లో భక్తి శ్రద్ధల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శివలింగానికి రుద్రాభిషేకం చేశారు. మండల కేంద్రంలోని శ్రీ ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో ఉదయం సహస్ర ఘటాభిషేకం, ధ్వజస్తంభం పూజలను అర్చకులు రాజ్‌కుమార్, భరత్, సిద్ధార్థశర్మ నిర్వహించారు. రామన్నగూడెంలోని శివాలయంలో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు గంగస్నానం చేయించి పల్లెకిలో ఊరేగించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేశ్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా షాపెల్లి గ్రామంలోని రాజన్నగుట్టపై స్వయంభుగా వెలిసిన శివలింగాన్ని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున గుట్టపైకి చేరుకున్నారు. అలాయాల్లో శివపార్వతుల కల్యాణాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఏటూరునాగారం గ్రామంలోని శివాలయంలో జరిగిన కల్యాణ వేడుకలను ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, బీఆర్ఎస్ నాయకుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు, ప్రదీప్‌బాబు తిలకించి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ తాడూరి రఘు, డైరెక్టర్లు పోరెడ్డి ప్రమీల, బట్టు తిరుపతి, కుమ్మరి చంద్రబాబు, వావిలాల ముత్తయ్య, గ్రామ పెద్దలు, రామన్నగూడెం ఆలయ చైర్మన్ ఎగ్గడి కోటేశ్వర్‌రావు, సర్పంచ్ దొడ్డ కృష్ణ, ఎంపీటీసీ సుమలత శ్రీను, కారం పోషాలు, ఆకుల రాంబాబు, శివనేని బుచ్చయ్య, బండారు శంకర్, అర్చకులు సాయి, పుల్లయ్య చార్యులు, సదానందం, రాజన్నగుట్ట ఆలయ అధ్యక్షుడు మాదరి రాజు, కోరగట్ల లక్ష్మణ్‌రావు, మాదరి రమేష్, జనార్దన్‌తో పాటు తతదితరులు పాల్గొన్నారు.

ములుగు రూరల్: మహాశివరాత్రి సందర్భంగా శివాలయాల్లో శివనామస్మరణం మారుమోగింది. శనివారం జిల్లాకేంద్రంలోని నగరేశ్వర ఆలయం, జాకారం శివాలయం, పత్తిపల్లిలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా జాగారం చేపడుతున్న భక్తులకు రాత్రి సమయంలో కల్చరల్ ప్రోగ్రాం నిర్వహించేందుకు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు పూర్తి చేశారు.

వెంకటాపురం(కె): మండల కేంద్రంలో వేంచేసి ఉన్నా శ్రీ ఉమారామాలింగేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం వైభవంగా శివరాత్రి వేడుకలను ఆలయ కమిటి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ కల్యాణం తిలకించేందుకు మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సౌకర్యాలు కల్పించారు. మండల కేంద్రంలో ప్రత్యేకంగా తయారు చేసిన ప్రభను ఊరేగింపు చేశారు.

కన్నాయిగూడెం: మండలంలోని బుట్టాయగూడెంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని శివపార్వతుల కల్యాణం అంగరంగా వైభవంగా నిర్వహించారు. కల్యాణాన్ని పెద్ద ఎత్తున హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.

మంగపేట: మంగపేటలోని శ్రీ ఉమాచంద్రశేఖర స్వామి, మల్లూరు శ్రీ శంభులింగేశ్వరాస్వామి, రాజుపేట కొండలింగేశ్వరస్వామి ఆలయల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు విస్సావఝ్జల నరేష్‌శర్మ, అనిపెద్ది నాగేశ్వర్‌రావు, వేణుమాధవ్ ఆలయాల్లో తెల్లవారుజాము నుంచి పూజలు నిర్వహించారు. మంగపేట, కమలాపురం, చుంచుపల్లి, రాజుపేట తదిత గ్రామాలకు చెందిన భక్తులు ఆయా గ్రామాలకు సమీపంలోని పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేశారు. శివరాత్రి జాగారం ఉండే శివభక్తులు కుటుంబ సభ్యులతో కలిసి అత్యంత భక్తి శ్రద్ధలో శివపార్వతులను దర్శించుకుని ద్వజస్తంభం వద్ద టెంకాయలు కొట్టి దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. ఉమా చంద్రశేఖరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని తీలకించేదుకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. శివరాత్రి సందర్భంగా మండలంలోని శివాలయాలు రంగు రంగుల విద్యుత్ దీపాల అలంకరణలో కాంతులీనుతూ సుందరంగా కనువిందు చేశాయి.

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని శివరాత్రి పండుగ ఉత్సవాలను ప్రజలు శనివారం ఘనంగా నిర్వహించారు. భక్తులకు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణ వేడుకలను తీలకించారు. భక్తులు ఉపవాసలతో జగాహరాలు చేశారు.



మంగపేట: శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు, తిలకిస్తున్న భక్తులు



మంగపేట: పూజలో పాల్గొన్న భక్తులు



మంగపేట: గోదావరి నదిలో పుణ్య స్నానాలు చేస్తున్న భక్తులు



ఏటూరునాగారం: కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు



ఏటూరునాగారం: కల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు



షాపెల్లి రాజన్నగుట్టలో..



రామన్నగూడెంలో..



ఏటూరునాగారం: శివాలయంలో భక్తుల సందడి



వెంకటాపురం(ఎం): రామప్పలో భక్తులు



వెంకటాపురం(ఎం): పూజలు చేస్తున్న భక్తులు



వెంకటాపురం(కె): ఊరేగింపు చేస్తున్న ప్రభ

గ్రామస్తులు కలిసికట్టుగా ఉండాలి



మాట్లాడుతున్న ఎస్సై అశోక్

వాజేడు: గ్రామస్తులు ఎలాంటి గొడవలకు పోకుండా కలిసి కట్టుగా ఉండాలని ఎస్సై రేఖ అశోక్ అన్నారు. మండల పరిధిలోని కొంగాల గ్రామంలో శనివారం సీఆర్‌పీఎఫ్, సివిల్ పోలీసులతో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ.. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వొద్దని తెలిపారు. ఎమైన సమస్యలు ఉంటే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

హామీల అమలులో కేసీఆర్ విఫలం



మాట్లాడుతున్న గటిక అజయ్‌కుమార్

నర్సంపేట : సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యాడని మాజీ ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ ఆరోపించారు. ఈ మేరకు పట్టణంలో ప్రజా గోస -బీజేపీ భరోసా కార్నర్ సమావేశం పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్ అధ్యక్షతన శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజలకు కుల భవనాలు ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చకపోగా మభ్యపెడుతున్నారన్నారు. కార్యక్రమంలో పృథ్వీరాజ్, వల్లాజి నరేందర్, ఠాకూర్ విజయ్‌సింగ్, చిలువేరు రజనిభారతి, రేసు శ్రీనివాస్, గుంటి వీరప్రకాశ్, కొంపెల్లి రాజు, రామాంజనేయులు, మల్యాల సాంబమూర్తి, శీలం సత్యనారాయణ, గూడూరు సందీప్, నకినబోయిన అమల, చింతం విజయరాణి, కవిత తదితరులు పాల్గొన్నారు.

'కేంద్రం' నిధులతోనే రాష్ట్ర అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న మొగిలి

శాయంపేట : కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతోందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాయరాకుల మొగిలి తెలిపారు. మండల కేంద్రంలో శక్తి కేంద్ర ఇన్‌చార్జి నరహరిశెట్టి రామకృష్ణ అధ్యక్షతన శనివారం నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశానికి మొగిలి హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని విస్మరించి మోసపూరిత పాలన సాగిస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతో పల్లెల్లో స్మశాన వాటికల, మరుగుదొడ్ల, ఇతర అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతూ రాష్ట్ర ప్రభుత్వమే చేస్తున్నట్టు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వమే రేషన్ కార్డుదారులకు ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తోందని, రాష్ట్రం ప్రభుత్వం ఏమీ ఇవ్వడం లేదన్నారు. సమావేశంలో బూత్ కమిటీ అధ్యక్షుడు మేకల సుమన్, నాయకులు గంగుల రమణారెడ్డి, ఉప్పు రాజు, మురళీ, రవి, రాజేశ్‌రెడ్డి, నవీన్, చంద్రమౌళి, రాజశేఖర్, శ్రీను, సుధాకర్, సురేందర్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ చట్టాలు అమలు చేయాలి

వెంకటాపురం(కె): ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసీ సీనియర్ నాయకుడు పూనెం సాయి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 317 జీఓతో ఆదివాసీలు తీవ్రంగా నష్ట పోతున్నారని అన్నారు. ఆదివాసీ జాబితాలో ఇతర 11 కులాలను కలుపుతామని ప్రభుత్వాలు చూస్తుంటే ఆదివాసీ ప్రజాప్రతినిధులు ఎమి పట్టకుండా ఉండటం హాస్యస్పదంగా ఉందని అన్నారు. ఆదివాసీ చట్టాలు అమలుకాక పోవటంతో ఆదివాసీ యువతనష్ట పోతున్నారని అన్నారు. ఆదివాసీ చట్టాలను కాపాడుకునేందుకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూనెంసూర్యం, నరేష్, యశ్వంత్, మోహనరావుతో పాటు తదితరులు ఉన్నారు.

పరామర్శ



పరామర్శిస్తున్న గోవింద్‌నాయక్

ములుగు రూరల్: మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన మారంరెడ్డి వెంకటసుబ్బారెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ శనివారం పరామర్శించారు. వెంకటసుబ్బారెడ్డి మృతదేహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు రమేశ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆదిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, కుమారస్వామి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



బహుమతి అందుకుంటున్న మోహనఅంజలి

మంగపేట: కోరమండల్ ఫర్టిలైజర్ కంపెనీ గర్ల్స్ చైల్డ్ ఎడ్యుకేషన్ స్కీంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో మండలంలోని రాజుపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిలు ప్రథమ, ద్వితీయ స్థాయిలో నగదు పురస్కారం అందుకున్నట్లు హెచ్‌ఎం గడ్డం శ్రీనివాస్ శనివారం తెలిపారు. 2021-2022 విద్యా సంవత్సరంలో కోరమండల్ కంపెనీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోటీలను జిల్లా కేంద్రంలో నిర్వహించినట్లు తెలిపారు. కాగా, హనమకొండలోని అంబేడ్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విజేతకు నగదు పురస్కారం కార్యక్రమం కార్యక్రమంలో రూ.5000 నగదు ప్రథమ బహుమతిని మోహన్‌అంజలికి, రూ.3500 నగదు బహుమతిని బహుమతినిఎస్‌కే రొజీనాకు పాఠశాల ఉపాధ్యాయుడు ఆనంద్ సమక్షంలో కంపెనీ ప్రతినిధులు అందజేసినట్లు హెచ్‌ఎం తెలిపారు. బహుమతులు అందుకున్న విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

భాగ్యరెడ్డి వర్మ సేవలు మరువలేనివి



భాగ్యరెడ్డి వర్మ వర్ధంతిలో పాల్గొన్న నాయకులు

ములుగు రూరల్: పేద ప్రజల కోసం భాగ్యరెడ్డి వర్మ చేసిన సేవలు మరువలేనివని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ పోరిక రవీందర్ అన్నారు. భాగ్యరెడ్డి వర్మ వర్ధంతిని శనివారం జిల్లాకేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద స్వేచ్ఛ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం ఉద్యమించిన మహోన్నతమైన వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ కొనియాడారు. అంటరాని వర్గాల ఉన్నతి కోసం సంస్కర్ణలు మొదలుపెట్టారని అన్నారు. పదవ తరగతి తెలుగులో ఉన్న భాగ్యరెడ్డి వర్మ పేరున భాగ్యోదయం అనే పాఠ్యాంశాన్ని బోధించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చందరమౌళి, బొమ్మకంటి రమేష్, పెండెల సాంబయ్య, ప్రకాష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆగయ్య, బోడ రాములు, రత్నం రాజేందర్, సంజీవ, సారయ్య, ప్రవీణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

శివయ్యతో సెల్ఫీ!



శివుడి విగ్రహం వద్ద సెల్ఫీలు దిగుతున్న యువత

కాళేశ్వరం: మహాశివరాత్రి సందర్భంగా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరాలయానికి శనివారం తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి భక్తులు తరలివచ్చారు. ఆలయం తూర్పు ద్వారం సమీపంలో ఏర్పాటు చేసిన శివుడి విగ్రహం వద్ద యువత, మహిళలు, చిన్నారులు సెల్ఫీలు దిగుతూ ఎంజాయ్ చేశారు. శివుడి విగ్రహం రంగురంగుల వెలుతురులో వాటర్ ఫౌంటేయిన్ నుంచి జల్లులు శివుడిపై పడుతుండడంతో సెంటర్ ఆఫ్ ఆకర్షణగా నిలిచింది. దీంతో యువత సెల్‌ఫోన్‌లో బంధించారు.